నిరుపయోగంగా ఆస్పత్రి భవనం

- కరోనా సమయంలో వర్చుసా సంస్థ సహకారంతో మోటకొండూర్ పీహెచ్‌సీలో నిర్మాణం
- 30 పడకలతో పాటు వైద్య సామగ్రి అందజేత
- తాళాలు వేసి ఉపయోగించని వైద్య శాఖ
- భవనాన్ని వాడుకలోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్న ప్రజలు


నిరుపయోగంగా ఉన్న ఆస్పత్రి భవనం


వాడుకలో లేని వైద్య సామగ్రి

మోటకొండూర్: మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా సమయంలో వర్చుసా సంస్థ ఆధ్వర్యంలో 30 పడకల ఆస్పత్రి భవనాన్ని నిర్మించారు. మారుమూల ప్రాంత ప్రజలకు సైతం మంచి వైద్యం అందాలని వర్చుసా సంస్థ వారు కోట్ల రూపాయలు వెచ్చించి దీనిని నిర్మించి 2022 జూలై 20న ప్రారంభించారు. భవనం నిర్మించడంతో పాటు పడకలు, ఇతర సామగ్రి కూడా సమకూర్చారు. కానీ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ భవనాన్ని ఉపయోగించకుండా తాళాలు వేసి వదిలేశారు. వైద్యులు దీనిని కేవలం మీటింగ్ హాల్‌గా సంవత్సరానికి ఒకటి రెండుసార్లు మాత్రమే ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వం నిధులు కేటాయించక కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భవనాలు శిథిలావస్థలో ఉంటే ఉన్న భవనాన్ని ఉపయోగించకుండా పక్కన పెట్టడంతో మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు ఉన్నా వైద్యం అరకొరగా అందుతుందని ఆరోపిస్తున్నారు. సిబ్బందిని పూర్తి స్థాయిలో కేటాయించి 24 గంటల వైద్య సేవలు అందించాలని, అందుబాటులో ఉన్న భవనాన్ని వినియోగించుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వైద్యులు లేరు



భుజం నొప్పి ఉందని బుధవారం ఉదయం మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాను. డాక్టర్ అందుబాటులో లేరు. నర్సు చూసి ఇంజక్షన్‌లు లేవని ట్యాబ్లెట్లు ఇచ్చి పంపించింది. ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ సమయానికి వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూడాలి.

– కొత్తపేట చంద్రయ్య, మేడికుంటపల్లి

అధునాతన భవనాన్ని వినియోగించుకోవాలి



మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గొప్ప చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో మాజీ సీఎం నీలం సంజీవరెడ్డి హయాంలోనే ఈ ఆస్పత్రిని ప్రారంభించారు. చుట్టూ 50 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాలకు అంబులెన్స్ సేవలతో పాటు ఉత్తమ వైద్య సేవలు అందించేవారు. ఈ ఆరోగ్య కేంద్రానికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా ఉన్న నూతన భవనాన్ని వినియోగంలోకి తేవడంతో పాటు సిబ్బందిని కేటాయించి 24 గంటల సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

– చామల ఉదయ్‌భానుచందర్‌రెడ్డి, చామల ఫౌండేషన్ చైర్మన్

భూ సమస్యల పరిష్కారానికే ‘భూ భారతి’


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్, పక్కన కలెక్టర్ హనుమంతరావు

అడ్డగూడూరు : భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నా రు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అధ్యక్షతన భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ధరణిలో భూ సమస్యలు పరిస్కరానికి నోచుకోలేదన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతు భూ భారతి చట్టంతో భూముల సమస్యలు తహసీల్దార్ కా ర్యాలయంలోనే పరిష్కారం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసీలల్దార్ శేషగిరి రావు , సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చేడెచంద్రయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు చిత్తలూరి సోమన్న, బాలెంల విద్యాసాగర్, ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగ చారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జోజి, చిరంజీవి, సోమిరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రతిజ్ఞ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

భువనగిరి: బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం పట్టణ శివారులోని వివేరా హోటల్స్ నిర్వహించారు. బడ్జెట్ స్కూల్స్‌లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా పాఠశాలల్లో విద్యను అందించాలన్నారు. అనంతరం స్మార్ట్ నూతన విధాన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మిర్యాల దుర్గ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు, కోశాధికారిగా ప్రభాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బసవరెడ్డి, జాయింట్ సెక్రటరీగా కోణార్క్‌రావులను నియమించారు. అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప గిడాల జలంధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీప తి శేఖర్‌రెడ్డి, జగ్గ మల్లారెడ్డి, వివిధ పాఠశాలల కరస్పాడెంట్లు, ప్రిన్సిపల్స్, యాజమానులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్ర


మోత్కూరు : పనకబండలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

భువనగిరి : భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసాని పల్లి, వడాయిగూడెం, జమ్మాపురం గ్రామాల్లో జై బాపు, జై బీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డీనేటర్ భరత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నాయకులు బాలయ్య, కృష్ణ, ఎల్ల శ్రీనివాస్, కోట మహేందర్, అశోక్, సాయి, పాండు, సుధాకర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ అన్నారు. మండలంలోని పనకబండ గ్రామంలో శుక్రవారం భారత రాజ్యాంగ పరి రక్షణ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, ధర్మయ్య, సూదగాని పాండు, బత్తిని గోపాల్, బత్తిని శేఖర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మల్కాపురం, బద్దుతండాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, నాయకులు చాడ భాస్కర్ రెడ్డి, హనుమంతు నాయక్, శ్రీనునాయక్, ఉపేందర్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు


తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు జరుగుతుందని బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు కుమారస్వామి, నంద గంగేష్, శ్రీనివాస్, వడ్డెమాన్ నరేందర్, అంకిరెడ్డి శ్రీనివా స్, దశరథ, కె.కృష్ణ, సముద్రాల శ్రీనివాస్, శంకర్, అర్చన, యాదగిరి, బైరి మహేందర్‌గౌడ్, అమరేందర్, రాంప్రసాద్, భాస్కర్, రవి, సత్యనారాయణ, శ్రీకాంత్, వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం


భువనగిరి : సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న చింతల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు

భువనగిరి: బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో సభకు హాజరు కావాలన్నారు. అనంతరం సభకు సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నల్లమాస రమేష్, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, మాజీ సింగిల్ వీండో చైర్మన్ చందుపట్ల రాజేశ్వర్ రావు, నాయకులు గుమ్మడి సురేందర్, సామ రవీందర్‌రెడ్డి, కుతాడి సురేష్, మనోహర్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభకు తరలిరావాలి

ఆలేరురూరల్ : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి గ్రామంలో గులాబీ జెండాను ఎగురవేసి రజతోత్సవ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ రచ్చ రమ్మన ర్సయ్య, బక్క రామ్‌ప్రసాద్ కోటగిరి పాండరి, కొరు కొప్పుల కిష్టయ్య, భానుచందర్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

మోత్కూరు : బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేర్లకంటి మచ్చగిరి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా నాయకులు పైళ్ల దయాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు బుశిపాక లక్ష్మి, పానుగుల్ల విష్ణుమూర్తి, రాంపాక నాగయ్య, యాదగిరి, నేర్లకంటి శ్రీను, బుషిపాక యాదగిరి పాల్గొన్నారు.

రాజాపేట : బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో మహేంద్ర యువసేన మండల అధ్యక్షుడు బిల్లకుదురు రాజు, నాయకులు సిరిపంగ మహేష్, నాగపురి పుల్లయ్య, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గౌడ శ్రీనివాస్‌పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి: కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖబాబురావు అన్నారు. శుక్రవారం మండలంలోని బాలంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని రైతు బజార్‌ను సందర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్, తాడూరి నర్సింహ, రంగా కృష్ణయ్య, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీటీసీ శివానంద్, నాయకులు శ్రీనివాస్, రమేష్, మంగప్రవీణ్, వెంకటేశం, నవీన్, రామకృష్ణ , మాజీ కౌన్సిలర్ సల్లావుద్దీన్, గుమ్మిడెల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాయిపల్లి, రహీంఖాన్‌పేట, కప్రాయపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఓ బి. పూజ శుక్రవారం పరిశీలించారు. ఇప్పటి వరకు ఎగుమతి చేసి ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఏఈఓలు మనీష, సౌమ్య, కేంద్రం నిర్వాహకులు పెండెం నరహరి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న అవినీతి అక్రమార్కులపై విచారణ జరపాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కార్యాలయ అడిషనల్ కమిషనర్ కృష్ణవేణిని కలిసి వినతిపత్రం అందజేశారు. హయశ్రీ యాడ్స్ యజమాని అక్రమంగా వైటీడీఏ, ఆలయ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలకు హోర్డింగ్‌లు వేస్తున్నారని..ఈ విషయంపై ఈవోకు ఫిర్యాదు ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని వినతిలో పేర్కొన్నారు. వినతి ఇచ్చిన వారిలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, చిర్క సురేష్ రెడ్డి, బందారపు మల్లేష్ గౌడ్, నరేష్, బోడ బుచ్చిబాబు, కర్రె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిపై నిరసనలు.. మృతులకు నివాళులు


చౌటుప్పల్: కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కిరాణం అసోసియేషన్ ప్రతినిధులు


మోత్కూరు : కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


ఆత్మకూరు(ఎం)లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పిస్తున్న యువకులు

భువనగిరిటౌన్ : జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కశ్మీర్‌లోని పహల్గాం పర్యాటకులపై ఉగ్రదాడిని నిరసిస్తూ శుక్రవారం పట్టణ కేంద్రంలోని మదీనా మజీదులో జుమా నమాజ్ అనంతరం ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. పర్యాటకులపై దాడిని తీవ్రంగా ఖండించారు. మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ అజ్గర్ అలీ, మహ్మద్ అలీషరీఫ్, సయ్యద్ సాధిక్, అజ్గర్, అబ్దుల్ రహీం, ఖయ్యూమ్, సయ్యద్ వహీద్, సయ్యద్ ఖాజా, సయ్యద్ అబ్బాస్, సయ్యద్ ఫర్హాద్, సయ్యద్ అమ్జత్, సయ్యద్ అన్వర్, సమీర్, అబ్దుల్ రెహాన్, అబ్దుల్ ఫారస్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

రామన్నపేట : కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎ మజీద్, కంపాటి యాదగిరి, నకిరేకంటి మొగులయ్య, యాదాసు యాదయ్య, యాపాల క్రిష్టారెడ్డి, జినుకల ప్రభాకర్, కేమ రామదాసు, బాసరాజు అశోక్‌కుమార్, పాల్వంచ జగత్, దినేష్, శ్రీశైలం, ఎం.వెంకట్‌రెడ్డి, సత్తయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతిచెందిన వారికి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నివాళులు అర్పించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాపోలు వేణు, కోశాధికారి జెల్ల రమేష్, జాయింట్ సెక్రటరీ అల్లి స్వాతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఊడుగు శ్రీనివాస్, తడక మోహన్, తాడూరి పరమేష్, ఎండీ ఖయ్యూంపాషా, జక్కర్తి శేఖర్, నకిరేకంటి జ్యోతి, నర్సింహ, జంగయ్య, పరమేష్, భరత్‌కుమార్, రాఘవేందర్ పాల్గొన్నారు.

కిరాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో..

పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి కిరాణం అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బస్టాండ్ వద్ద పాకిస్థాన్ జెండాను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు కాంశెట్టి వెంకటేష్ , వీసం చంద్రారెడ్డి, కాంశెట్టి చంద్రశేఖర్, ఉప్పల కృష్ణ, ఊర కృష్ణమూర్తి, కై రంకొండ వెంకటనర్సయ్య, యాదగిరి, లింగస్వామి, బి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శివ, వినోద్ పాల్గొన్నారు.

పర్యాటకులపై దాడి హేయమైన చర్య

వలిగొండ : పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ అఖిల్ పాషా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పర్యాటకులపై పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండీ యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండీ జిలాని, ఎండీ ఖుర్షీద్, ఎండీ షరీఫ్, ఎండీ జాని పాషా,ఎండీ ఎస్దాని, మక్సుద్ ఖాన్, ఎండీ షనూర్, సమీయుద్దీన్, ఎండీ ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్,ఆజం, ఆరిఫ్, జాహేద్, ఆబ్బు, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): జమ్ము కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి శుక్రవారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శ్యంతన్‌రాజు, కార్యదర్శి ఎలిమినేటి మురళికృష్ణ, మాజీ అధ్యక్షుడు చెరుకు శ్రీనువాస్ గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, సీనియర్ సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, మొలుగూరి కరుణాకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : కశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కోసం కాంగ్రెస్ పార్టీ, ప్రజా భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నివాళులర్పించారు. . జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి పాత బస్టాండ్ మీదుగా పోతాయిగడ్డలోని అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ గుర్రం లక్ష్మినర్సింహ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు ముద్దం జయశ్రీ, పల్లపు సమ్మయ్య, ఎం.డీ.మజీద్, పురుగుల మల్లయ్య, శేఖరాచారి, మెంట నగేష్, స్వామిరాయుడు, పోలినేని ఆనందమ్మ, ప్రజా భారతి సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు డీ అరవింద రాయుడు, కార్యదర్శి గుమ్మడెల్లి వెంకన్న, ప్రతినిధులు ఉప్పలయ్య, మహేందర్, వెంకటేశ్వర్లు, యాదగిరి, బయ్యని రాజు, మచ్చగిరి, యాకస్వామి, ఎస్.ఎన్.చారి తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేటలో : నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు


భూదాన్‌పోచంపల్లి : నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ముస్లింలు


వలిగొండలో..

ఆస్పత్రి ఎదుట మృతుడి కుటుంబసభ్యుల ఆందోళన


మృతదేహం ఎదుట రోధిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

యాదగిరిగుట్ట: వైద్యం వికటించడంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు యాదగిరిగుట్ట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. పట్టణంలోని పాత గుండ్లపల్లి హనుమాన్ ఆలయం వద్ద నివాసం ఉంటున్న అన్నారం శివశంకర్ (26)కు శుక్రవారం ఉదయం కడుపునొప్పి రావడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చాడు. ఆర్ఎంపీ వైద్యుడు ఉపేందర్ అతడికి ప్రథమ చికిత్స చేశాడు. శివ శంకర్ ఆరోగ్య పరిస్థితి బాగాలేదని, మెరుగైన ఆస్పత్రికి తీసుకెళ్లాలని కుటుంబ సభ్యులకు సూచించాడు. దీంతో వారు 108 వాహనానికి ఫోన్ చేయగా.. 45 నిమిషాల తరువాత ఆస్పత్రి వద్దకు వచ్చింది. అప్పటికే శివ శంకర్ అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించి శివ శంకర్ మృతి చెందాడని నిర్ధారించారు. దీంతో శివ శంకర్ మృతికి ఆర్ఎంపీ వైద్యుడే కారణమంటూ మృతుడి బంధువులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించారు. మృతుడి భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.

చెట్ల కిందే పడిగాపులు


పోలీస్‌స్టేషన్ ఎదుట చెట్లకింద సేదదీరుతున్న బాధితులు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వివిధ కేసుల నిమిత్తం అధికారులను కలవడానికి వచ్చే బాధితులు, వారికి తోడుగా వచ్చిన వారికి గంటల తరబడి నిరీక్షణ తప్పడం లేదు. స్టేషన్ ఆవరణలో సరైన నీడ సౌకర్యం లేకపోవడంతో సమీపంలోని చెట్ల కిందకు చేరుతున్నారు. నీడతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

సబ్ స్టేషన్‌లో మంటలు

గుండాల : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్‌ను నిలిపివేసి మంటలు ఆర్పారు. మంటలు అదుపులోకి రావడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

బోనమెత్తిన మహిళా కానిస్టేబుళ్లు


బోనాలు ఎత్తుకొని వస్తున్న కానిస్టేబుళ్లు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఉప్పలమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కా నిస్టేబుళ్లు బోనం ఎత్తుకుని ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేసి అమ్మ వారికి నైవేద్యం సమర్పించారు.

క్లుప్తంగా

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

యాదగిరిగుట్ట: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఏసీపీ రమేష్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆటో డ్రైవర్లకు, దుకాణదారులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన వెంట ఎస్సై ఉదయ్ కిరణ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ డిమాండ్ చేశారు. ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టు భువనగిరిలో న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను చేయాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి రవీందర్, నాయక్ రమేష్, గోద వెంకటేశ్వర్లు, గుజ్జుల గోపాల్ రెడ్డి, వారాల నర్సిరెడ్డి, నరసింహ యాదవ్, ఎం.చంద్రశేఖర్ రెడి ఉన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించనున్న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశ ం నిర్వహించారు. సమావేశంలో పిట్ట రాములు,గుంటోజు శ్రీనివాసాచారీ, దోనూరి నర్సిరెడ్డి, చింతకాలయ నర్సింహ, కృష్ణమూర్తి, మంగమ్మ, మారయ్య, రామాంజనేయులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు నిర్మాణం చేయనున్న సెంట్రల్ లైటింగ్ సిస్టమ్, డబుల్ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం పీఆర్ డీఈ మంగులాల్ పరిశీలించారు. ఆయన వెంట ఏఈ సుధాకర్ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా లోని లేబర్ అడ్డ వద్ద కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం జిల్లా కార్మిక శాఖ అధికారి మొయిజ్ ఉద్దీన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూ సీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సామల శోభన్ బాబు, నరేష్, మహేష్, కృష్ణ, అండాలు, రవి నరసింహ పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

మోత్కూరు : చట్ట సభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర నాయకుడు చుక్కల సత్యనారాయణ, గునిగంటి చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరులో బీసీ కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, పాశం సత్యనారాయణ, గూడ చెన్నయ్య, ముద్రబోయిన లచ్చయ్య, యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీను పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తా వద్ద శుక్రవారం రాత్రి రామన్నపేట సీఐ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట ఎస్ఐ డి.నాగరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచంపల్లి అర్బన్‌బ్యాంకు భవనం ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్‌లు శుక్రవారం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. అలాగే చేనేత రుణమాఫీ, చేనేత అభయహస్తం పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని విన్నవించారు. పోచంపల్లి మండలానికి నిలిచిన రైతు భరోసా నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

బాలికల చిత్రపటాలకు నివాళి

బొమ్మలరామారం : మండలంలోని హాజీపూర్ గ్రామంలో ఆరేళ్ల క్రితం మృతి చెందిన బాలికలు పాముల శ్రావణి, తిప్పబోయిన మనీషా, తుంగని కల్పనల చిత్రపటాలకు శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పక్కీరు రాజేందర్ రెడ్డి, నాయకులు కుర్మిండ్ల ఈశ్వర్ గౌడ్, బాల్‌రాజ్ గౌడ్, భీమ్ రాజ్,గుర్రం ప్రవీణ్ రెడ్డి, నర్సింహారెడ్డి, టిల్లు యాదవ్ పాల్గొన్నారు.

డీపీఓ విచారణ

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన ఐటీ పాముల పాపయ్య, ఐటిపాముల రాజు మధ్యలో ఉన్న ప్లాట్ వివాదంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పుడు ధ్రువీకరణ పత్రం ఇచ్చాడని పాపయ్య కుమారుడు ప్రభాకర్ ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై డీపీఓ సునంద శుక్రవారం విచారించారు. తప్పుడు ధ్రువీకరణ పత్రం ఇచ్చినట్లు నిర్ధారించుకుని పంచాయతీ కార్యదర్శిని మందలించారు. ప్రభాకర్ కు ప్లాట్‌కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని సరి చేసి ఇవ్వాలని ఆదేశించారు.